**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:316 | గురువారం జూన్ 18, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# తర్వాత వాట్సప్‌నూ బ్యాన్ చేస్తారా?

## కేంద్రం తీరుపై రాహుల్ ఫైర్

- టెలిగ్రామ్ బ్యాన్‌ను రాహుల్ గాంధీ తప్పుబట్టారు.
- విద్యార్థులకే నష్టం జరుగుతుందని అన్నారు.
- పేపర్ లీక్‌లను ఇలా అరికట్టలేమని వ్యాఖ్య.
- "వాట్సప్‌లో లీక్ అయితే దాన్నీ బ్యాన్ చేస్తారా?" అని ప్రశ్న.
- నిందితులను కాకుండా విద్యార్థులనే లక్ష్యంగా చేసుకున్నారని విమర్శ.
- నీట్ వివాదం నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమని ఆరోపణ.
- పేపర్ లీక్ మాఫియాపై చర్యల్లో ప్రభుత్వం విఫలమైందని విమర్శ.



2లో

# వాళ్లు పరాన్నజీవులు..

## కఠినంగా ఉండాల్సిందే: సుప్రీంకోర్టు

దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న సైబర్ నేరాలపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సైబర్ నేరగాళ్లు అమాయక ఇన్వెస్టర్లను మోసగించి.. కోట్ల రూపాయలు దోచుకుంటున్నారంటూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



2లో

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

- ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది
- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఏఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- కులమాతలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం
- ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్
- స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



వివరాలు 2 లో..




## ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఒక్కరికీ రుణం ఇవ్వలేదు: హరీశ్‌రావు



హుస్నాబాద్: ఎస్సీ కార్పొరేషన్ నుంచి గత 30 నెలల్లో ఒక్కరికి కూడా రుణం ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. "ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నిధుల విషయంలో కేసీఆర్ ఆనాడు చట్టం చేశారు. ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించారు. పోడు భూములకు పట్టాలివ్వడంతో పాటు రైతుబంధు ఇచ్చి.. ఎస్టీలను అక్కున చేర్చుకున్నారు. ఆనాడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరం తెలంగాణ కోసం రాజీనామా చేశాం. రేవంత్‌రెడ్డి కూడా రాజీనామా చేసి స్పీకర్‌కు జిరాక్స్ పేపర్ ఇచ్చారు. తెలంగాణ కోసం ఏనాడు పోరాడని వ్యక్తి ఇవాళ సీఎం అయ్యారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

2లో

# అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్ కళ్యాణ్



2లో

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని
- ఇంటికి వెళ్లి పరామర్శించిన ఉప ముఖ్యమంత్రి
- వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం
- కుటుంబ జీవనోపాధికి క్యాంటీన్ ఏర్పాటు
- భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

## గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణ..


### ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ: పొంగులేటి




2లో

## జోన్-2 ఆర్జేడీగా తిమ్మప్ప బాధ్యతల స్వీకారం

- బాధ్యతలు స్వీకరించిన పి. తిమ్మప్ప
- ప్రభుత్వ పథకాల ప్రచారమే లక్ష్యం
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు



2లో

# ద్వారకాతిరుమలలో 'టికెట్ల' సెగ..

## అనుమతులు లేకుండానే రూ. 2 వేల టికెట్లు జారీ..

### కేవలం అరగంట కార్యక్రమానికి రూ.2 వేలా?

### భక్తులపై భారం!



మిగతాది 2లో

# సంపాదకీయం

## ప్రజాస్వామ్య ప్రహసనంలో మీనాక్షి అంకం

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేసిన ఒక అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించాల్సిందిగా రాయలసీమకు చెందిన కొందరు నేతలు నాడు శాసనసభ సెక్రటరీగా ఉన్న సత్యనారాయణరావు అనే రిటర్నింగ్ అధికారిపై తీవ్ర ఒత్తిడి చేశారు, ప్రలోభపెట్టారు. ఆ రిటర్నింగ్ అధికారి భయభ్రాంతుడై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సంప్రదించారు. 'మీరే ఒత్తిళ్లకూ లొంగవద్దు. నిబంధనల ప్రకారం నిర్భయంగా వ్యవహరించండి' అని ఆయన ఆ అధికారికి చెప్పినట్లు సమాచారం. 2009లో వైఎస్ జమానాలో కనిగిరి నుంచి శాసనసభకు పోటీ చేసిన తెలుగుదేశం అభ్యర్థి కదిరి బాబూరావు తన అఫిడవిట్‌లో ఒకచోట సంతకం చేయడం మరిచిపోయారు. సాయంత్రం 5 గంటల వరకు ఏమీ చెప్పకుండా వ్యూహాత్మక మౌనం పాటించిన రిటర్నింగ్ అధికారి ఆ తర్వాత సంతకం లేదన్న కారణంతో బాబూరావు నామినేషన్ పత్రాలను తిరస్కరించారు. ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణకు సన్నిహితుడుగా బాబూరావు పేరు పొందారు. అభ్యర్థుల తలరాతను నిర్ణయించడంలో రిటర్నింగ్ అధికారులు ఎంత కీలకపాత్ర పోషిస్తారో చెప్పేందుకు ఇవి ఉదాహరణలు మాత్రమే. కురుక్షేత్ర సంగ్రామంలో ఒక్క రోజైనా పాండవులను ప్రవేశించకుండా అడ్డుకోగలిగిన శక్తి సైంధవుడికి ఉన్నట్లే, ఎన్నికల యుద్ధంలో రిటర్నింగ్ అధికారులు కూడా అప్పుడప్పుడు సైంధవ పాత్ర పోషిస్తారు. వారి శక్తి అంత బలమైనది.

ఇటీవల మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాలను తిరస్కరించడంలో అరవింద్ శర్మ అనే రిటర్నింగ్ అధికారి కీలక పాత్ర పోషించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న అరవింద్ శర్మ అంతకు ముందు లోక్‌సభలో డైరెక్టర్‌గా ఉండేవారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమిస్తున్న కాలంలో వ్యవసాయ మంత్రిగా ఉన్న నరేంద్రసింగ్ తోమర్ సహాయంతో అరవింద్ శర్మ మధ్యప్రదేశ్‌కు వచ్చారంటే ఆయనకు బీజేపీతో ఉన్న బలమైన సంబంధాలు ఊహించుకోవాల్సిందే. తోమర్ ఇప్పుడు మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్నారు. బహుశా మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో ఒక ఫిర్యాదు దాఖలైందన్న విషయం బీజేపీ వర్గాలకు నోటిఫికేషన్ రాకముందే తెలిసి ఉండాలి. లేకపోతే తమకు బలం లేకపోయినా మూడో అభ్యర్థిని రంగంలోకి దించేవారు కాదు.

మీనాక్షి నామినేషన్ దాఖలు చేయడం, బీజేపీ వెంటనే ఆమెపై ఉన్న కేసును రిటర్నింగ్ అధికారికి గుర్తు చేయడం, ఆయన వెంటనే ఆమె నామినేషన్‌ను తిరస్కరించి, బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించడం అంతా ఆగమేఘాలపై జరిగిపోయింది. బీజేపీ ఏమి చేసినా అంతా పకడ్బందీగా, ఎంతో ముందుగా ప్లాన్ చేస్తుందని అర్థమవుతోంది.

గత ఏప్రిల్‌లో మూడు రోజుల పాటు పార్లమెంటులో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసినప్పటికీ మోదీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ఆమోదించుకోలేకపోయింది. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలా ప్రతిపక్షాలు బిల్లులు వీగిపోయేలా చేయడం ఇది మొదటిసారి. పశ్చిమబెంగాల్‌లో తొలిసారి బీజేపీ అఖండ మెజారిటీతో విజయం సాధించడంతో ఆ పార్టీకి ఆత్మవిశ్వాసం పెరిగింది. పార్లమెంట్ ఉభయ సభల్లో అత్యధిక సంఖ్యాబలాన్ని పెంచుకునేందుకు అన్ని రకాల పద్ధతులు ఉపయోగించాలనుకున్నారు. అందులో భాగంగా 20 మంది లోక్‌సభ సభ్యులు తృణమూల్ ఎంపీలు పార్టీ నుంచి విడివడి 'నేషనలిస్టు సిటిజన్స్ పార్టీ' అనే ఒక అనామక పార్టీలో చేరి ఎన్డీఏకు మద్దతు ప్రకటించారు. రాజ్యసభలో ఆ పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులు రాజీనామా చేశారు.

## గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణ..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలను గుర్తించేందుకు సమగ్ర సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియపై అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమంలో సుమారు 75 వేల మంది తాము గుడిసెల్లో నివసిస్తున్నామని దరఖాస్తు చేసుకున్నారని.. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు ఇప్పుడు కూడా స్థానిక ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా అర్హులను గుర్తించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో గుడిసెల్లో నివసిస్తున్న పేదలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి రెండు వేల చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసినందున..

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పేదల నివాస భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గానికి 500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఇళ్లను ఈ పథకం కింద ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. గోడలు, పునాదులు బలంగా ఉన్నప్పటికీ పైకప్పులు టార్పాలిన్ షీట్లు, రేకులు, నాపరాళ్లతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వాటిని గుర్తించి స్లాబ్ నిర్మాణం కోసం రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు మంత్రి చెప్పారు.

## ద్వారకాతిరుమలలో 'టికెట్ల' సెగ..

మొదటిపేజీ తరువాయి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 17**

**ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో అన్నప్రాశన, అక్షరాభ్యాసం, నామకరణం వంటి శుభకార్యాల నిర్వహణలో అమలవుతున్న కొత్త నిబంధనలు వివాదాస్పదంగా మారాయి. రూ. 2,000 ప్రత్యేక టికెట్ ఉన్నవారికే అనివేటి మండపంలో అనుమతినిస్తూ, సాధారణ భక్తులను నిర్లక్ష్యం చేస్తుండటంపై భక్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఆలయానికి వచ్చే చిన్నారుల కోసం నిర్వహించే ఈ కార్యక్రమాలను గతంలో రూ. 200 టికెట్ ద్వారా అనివేటి మండపంలో నిర్వహించేవారు. అయితే, తాజాగా రూ. 2,000 ప్రత్యేక టికెట్ విధానాన్ని తీసుకురావడంతో సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కొత్త టికెట్ తీసుకున్న వారికే మండపంలో చోటు కల్పిస్తుండటంతో, రూ. 200 టికెట్ కొన్న కుటుంబాలు భక్తులు నడిచే మార్గంలోనే కార్యక్రమాలు జరుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.భక్తులకు కష్టాలు

ఈ వ్యవహారంలో మరో ఆరోపణ కూడా వినిపిస్తోంది. రూ. 200 టికెట్ ఉన్నవారిని ఎవరైనా సిబ్బంది మండపంలోకి అనుమతిస్తే, వారి జీతాల్లో కోత విధిస్తామని ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో సెక్యూరిటీ సిబ్బంది భయపడి భక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారని, టికెట్ తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్పందించని యంత్రాంగం

కేవలం అరగంట పాటు సాగే కార్యక్రమానికి రూ. 2,000 వసూలు చేయడం ఏ నిబంధనల ప్రకారం జరుగుతోందని భక్తులు నిలదీస్తున్నారు. ఈ నిధుల సేకరణకు దేవాదాయ శాఖ లేదా ఆలయ ట్రస్ట్ బోర్డు నుండి అధికారిక అనుమతి ఉందా? వసూలు చేసిన సొమ్ము ఏ ఖాతాకు వెళ్తోంది? వంటి ప్రశ్నలకు ఆలయ యాజమాన్యం నుండి ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రాలేదు.పవిత్రమైన ఆలయంలో ఆర్థికపరమైన వివక్ష చూపడం దారుణమని, వెంటనే అధికారులు స్పందించి ఈ విధానాన్ని సమీక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వాళ్లు పరాన్నజీవులు..

### కఠినంగా ఉండాల్సిందే: సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

అటువంటి పరాన్నజీవుల పట్ల కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సైబర్ నేరారోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఒక్కటిగా కలిపేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణలో భాగంగా భారత ప్రధాన న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు నిరాకరించారు. సైబర్ నేరాల బాధితులు దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉంటారని సీజేఐ అన్నారు. సైబర్ నేరస్థులు (జఎవతీ ఎతీఅఎఱఅఱఖ్రీం) ఒక రాష్ట్రంలో పోలీసులకు దొరికితే మరో రాష్ట్రానికి వెళ్లి అక్కడి ప్రజలను దోచుకుంటారని.. వారిని జైల్లో ఉంచడమే ప్రజలకు మంచిదని పేర్కొన్నారు. గతేడాది చివరి నాటికి భారతీయులు డిజిటల్ మోసాల వల్ల రూ.3వేల కోట్లకు పైగా నష్టపోయారని.. దేశంలో సైబర్ నేరాల తీవ్రతను ఇది తెలియజేస్తోందని సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉపశమనం కోరేందుకు సంబంధిత హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు.

ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విద్యా నమూనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యాశాఖ కోసం రూ.8,500 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహలు పేద ప్రజల్లో ఉన్నాయని, ఆ నమ్మకాన్ని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. విద్యా కమిషన్ వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలను సందర్శించి రూపొందించిన నివేదిక ఆధారంగానే ఈ కొత్త విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన 'దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది' అనే భావనను స్ఫూర్తిగా తీసుకుని విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని, అందుకే విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరారని సీఎం తెలిపారు. భారీగా దరఖాస్తులు రావడంతో అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ విజయానికి అక్కడి ఉపాధ్యాయుల కృషే కారణమని, వారు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తాను కూడా గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం గుర్తు చేసుకున్నారు. ఆరో తరగతి చదవడానికి రోజూ ఆరు కిలోమీటర్లు నడిచి వెళ్లేవాడినని చెప్పారు. తమ కుటుంబం ఆర్థికంగా బాగానే ఉన్నప్పటికీ చదువుకున్నవారు లేరని, 17 ఏళ్ల వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు సహా ఎన్నో ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో కులాల మధ్య గోడలు నిర్మిస్తున్నారని, ఆ గోడలను కూల్చాలనే ఉద్దేశంతో అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. విద్య ద్వారా సమానత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేకపోతోందని అన్నారు. ఇటీవల దక్షిణ కొరియాను సందర్శించి అక్కడి క్రీడా విధానాలను అధ్యయనం చేశానని చెప్పారు. 2034 నాటికి తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించే క్రీడాకారులను తయారుచేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

రాజకీయ స్వార్థంతో కొందరు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ కిట్లు అందించేందుకు పారదర్శకంగా టెండర్లు నిర్వహించినప్పటికీ.. కొందరు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఉన్నత విద్యావంతులు కూడా వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ సమక్షంలో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తర్వాత వాట్సప్‌నూ బ్యాన్ చేస్తారా?

మొదటిపేజీ తరువాయి

నీట్ పునఃపరీక్ష నేపథ్యంలో ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్'పై కేంద్రం నిషేధం విధించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం చర్య దొంగను పట్టుకోవడానికి బదులుగా.. బాధితుడి ఇంటి తలుపునకు తాళం వేయడంలా ఉందంటూ ఎద్దేవా చేశారు. నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, చర్చలు, ప్రిపరేషన్ కోసం లక్షలాది మంది విద్యార్థులు ఎప్పటినుంచో టెలిగ్రామ్ (వశ్రీవస్త్రతీఖఎ)ను ఉపయోగిస్తున్నారని.. దీనిపై నిషేధం విధించడం వల్ల వారు నష్టపోయే ప్రమాదముందని పేర్కొన్నారు. అసలు ఈ ఆలోచన పేపర్ లీక్‌లు అరికట్టడానికి ఎలా ఉపయోగపడుతుందని ప్రశ్నించారు. నిందితులు టెలిగ్రామ్ కాకుంటే వాట్సప్‌లోనూ పేపర్లు లీక్ చేస్తారని అన్నారు. అలా అని వాట్సప్‌ను కూడా బ్యాన్ చేస్తారా? అంటూ ప్రశ్నించారు.

ఈ నిషేధం తీరు పరీక్షల్లో మోసాలకు పాల్పడే పేపర్ లీక్ నెట్‌వర్క్‌లను కాకుండా, విద్యార్థులనే లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఉందని రాహుల్ ఆక్షేపించారు. నీట్ అభ్యర్థులకు జరిగిన అన్యాయం నుంచి దృష్టి మరల్చడానికే కేంద్రం ఈ ఎత్తుగడ వేసిందని విమర్శించారు. దేశంలో పదేపదే పేపర్ లీక్‌లకు పాల్పడుతున్న నిందితులపై చర్యలు తీసుకోవడంలో మోదీ యంత్రాంగం విఫలమైందన్నారు. ప్రభుత్వ కనుసన్నల్లోనే పేపర్ లీక్ మాఫియా నడుస్తోందని.. దానిని కప్పిపుచ్చుకొనేందుకే పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా బలగాలను మోహరించడం, ప్రశ్నపత్రాలను వైమానిక దళం ద్వారా పంపించడం వంటి నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం మాట వినకపోతే తమ హక్కులను ఎలా సాధించుకోవాలో యువతకు తెలుసని అన్నారు.

## అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి



**వరంగల్, జూన్ 17 :**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అరుదైన డి.ఎన్.డి జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన హనుమకొండకు చెందిన యువ అభిమాని నిరంజన్ కోరికను మన్నించి బుధవారం స్వయంగా అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. నిరంజన్ బెడ్‌పై కూర్చుని ఆత్మీయంగా హత్తుకుని ఓదార్చారు. అతని తల్లిదండ్రులు రాంగోపాల్, మానసలతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇస్తూ తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. వైద్య ఖర్చుల కోసం రూ. లక్ష ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబ జీవనోపాధి కోసం క్యాంటీన్ పెట్టించాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

**భద్రకాళి అమ్మవారి దర్శనం**

నిరంజన్ పరామర్శ అనంతరం పవన్ కళ్యాణ్ నేరుగా వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయానికి వెళ్లి దర్శించుకున్నారు. అభిమాని నిరంజన్ ఆరోగ్యం కోసం అమ్మవారికి పట్టువస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరంజన్ కోసం ప్రత్యేకంగా పూజలు చేయించిన అమ్మవారి వెండి ప్రతిమను ఆలయ ప్రాంగణంలోనే అతని తల్లిదండ్రులకు బహూకరించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనాలు అందించారు. ఈ పర్యటనలో జనసేన నాయకులు శంకర్ గౌడ్, రామ్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

హన్మకొండ, వరంగల్ నగరాలకు విచ్చేసిన పవన్ కళ్యాణ్‌కు జనసైనికులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. రహదారి పొడుగునా తరలివచ్చిన జనానికి ఆయన అభివాదం చేశారు. ఈ సందర్భంగా తన వరంగల్ పర్యటనకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన డీజీపీ సీవీ ఆనంద్, పోలీసు యంత్రాంగానికి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## జోన్-2 ఆర్జేడీగా తిమ్మప్ప బాధ్యతల స్వీకారం

మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, జూన్ 17**

సమాచార పౌర సంబంధాల శాఖ జోన్-2 విజయవాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా (రీజినల్ జాయింట్ డైరెక్టర్) పి. తిమ్మప్ప బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని కమిషనరేట్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రభుత్వ పథకాల ప్రచారం**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మీడియా సమన్వయంతో ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరేలా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తిమ్మప్ప తెలిపారు. ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల ప్రచారాన్ని మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరువయ్యేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

**30 ఏళ్ల సుదీర్ఘ సేవలు**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జర్నలిజం పూర్తి చేసి 1996 లో సమాచార శాఖలో చేరిన ఈయన 30 సంవత్సరాల సర్వీసులో పలు జిల్లాల్లో పనిచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన ఈయన, ఇటీవల పదోన్నతిపై ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని 8 జిల్లాలకు ఆర్ జె డి జోన్ -2 గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై సమన్వయంతో పనిచేసి శాఖ పనితీరును మెరుగుపర్చాలని సూచించారు.

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి,

- అధికారులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి
- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 17, 2026:** సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా అధికారులకు సమాచార హక్కు చట్టం--2005 (ౡ× ాఘ్--2005) సమర్థవంతమైన అమలు, ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం, చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సాధించేందుకు అధికారులు చట్ట నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని, చట్టం ప్రకారం 30 రోజులలోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రథమ అప్పీళ్ల అధికారులకు (ఫ్రీఅతీర్ ాజాజూవశ్రీశ్రీఫ్వ ాబ్ప్రశీతీణ్అవం), ప్రజా సమాచార అధికారులకు (ఆ×ూం), సహాయ ప్రజా సమాచార అధికారులకు (ుఆ×ూం) సమాచార హక్కు చట్టం--2005 లోని ముఖ్యమైన నిబంధనలు, దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన కాలపరిమితులు, అప్పీళ్ల నిర్వహణ, సమాచారాన్ని అందించడంలో పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి అధికారి సమాచార హక్కు చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలిపారు. కమిషన్ ముందు అప్పీళ్ళ పరిష్కార సమయంలో ప్రజా సమాచార అధికారులు (ఆ×ూం) తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ అందించిన సలహాలు, సూచనలు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లాలోని పెండింగ్ లో ఉన్న అప్పీళ్ళ దరఖాస్తులను ప్రభుత్వ శాఖల వారీగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేద కుటుంబాల్లో ఆనందోత్సాహాలు

- ఎల్కతుర్తికి 480 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు: ఎంపీడీవో
- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేస్తాం: ఎంపీడీవో విజయ్ కుమార్





**ఎల్కతుర్తి, జూన్ 17(జనసముద్రం)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన ఐత మహాలక్ష్మి కుటుంబం నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గోడిశాల రాజయ్య గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కడారి సురేందర్, జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకుడు ఎలకంటి మల్లాచారి, యువ కాంగ్రెస్ నాయకుడు వీణవంక రమేష్ చారి, గ్రామ పెద్ద పాములపర్తి రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకుడు శనిగరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాలక్ష్మి--శివ బబ్లు కుటుంబాన్ని శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. "ఇందిరమ్మ ఇల్లు పథకంతో మా సొంతింటి కల నెరవేరింది.నిరుపేద కుటుంబమైన మాకు ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీడీవో విజయ్ కుమార్, గ్రామ కార్యదర్శి జె. శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు" అని మహాలక్ష్మి తెలిపారు.మండల ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఎల్కతుర్తి మండలానికి 480 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో 360 ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్‌ను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని, ఎల్కతుర్తి మండలానికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి సేవలను కొనియాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దామేరలో ఉత్సాహంగా గౌడ సంఘ కమిటీ ఎన్నికలు

- సంఘ ఐక్యతతో అభివృద్ధి సాధిస్తాం: పాటి శ్రీనివాస్ గౌడ్
- మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలవనున్న గౌడ సంఘ ప్రతినిధులు
- ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధిపై మంత్రికి వినతి



గౌడ సంఘం అధ్యక్షుడు పాటి శ్రీనివాస్



ఉపాధ్యక్షులు తండ రమేష్

**ఎల్కతుర్తి, జూన్ 17 (జనసముద్రం)** హనుమకొండ జిల్లాఎల్కతుర్తి మండలంలోని దామేర గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గ కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి అబ్కారీ కోఆపరేటివ్ అధికారి శ్రావణ్ రెడ్డి హాజరయ్యారు.నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా ఉమ్మగోని ప్రభాకర్ గౌడ్, అధ్యక్షుడిగా పాటి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా తండా రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చిర్ర సుధాకర్ గౌడ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పాటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మార్గదర్శకత్వంలో, సంఘ పెద్దలు మరియు సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. సంక్షేమ పథకాలను గౌడ కులస్తులకు చేరేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.కమిటీలో డైరెక్టర్లుగా మంద (పతాంజలి) రమేష్, మంద చిన్న రాజబాబు, పూదరి కుమారస్వామి, పచ్చిమట్ల సదానందం, తోట రమేష్, ఉమ్మగోని సురేందర్ తదితరులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు మంద రవీందర్, మాజీ ఉపాధ్యక్షుడు తండా రాజు నూతన అధ్యక్షుడు పాటి శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో డీలర్ తోట రవి, తండా మొండయ్య, పాటి కొత్త కుమారస్వామి, తండా కొమురయ్య, ఉమ్మగోని యుగంధర్, మంద రాములు, మంద రవి, చిర్ర చంద్రమౌళి గౌడ్, బాలగౌడ్, వీరస్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్ (రేవంత్) తదితరులు పాల్గొన్నారు.మంత్రిని త్వరలో కలవనున్న గౌడ సంఘ ప్రతినిధులు

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు మరియు డైరెక్టర్లు త్వరలో రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలవనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దామేర గ్రామంలోని ఎల్లమ్మ తల్లి--కంటమయ్య ఆలయ అభివృద్ధి, గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు అధ్యక్షుడు పాటి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.

# జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**మల్కాజ్‌గిరి 17 జూన్ (జన సముద్రం న్యూస్):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను అర్థం చేసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.

జేపీసీ వెంకన్న మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి ఆదర్శనీయమని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం సందర్భంగా నాయకులు ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి,





- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 17, 2026:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా నిర్మాణ పనులు నిర్వహించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, విద్యా సదుపాయాలు, భోజనం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల కూడా శ్రద్ధ చూపాలని సూచించారు.

పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు, అకడమిక్ రికార్డులు, ఇతర పరిపాలన రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల అభ్యాస స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వంటగది, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గదులు, ఇతర సౌకర్యాలను పరిశీలించి విద్యార్థినుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు :- ప్రిన్సిపల్ డాక్టర్ కే.వేంకయ్య



**కోరుట్ల నియోజకవర్గ జన సముద్రం న్యూస్ మహమ్మద్ అఫ్రోజ్ మెట్ పల్లి జూన్ 17** కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రకటించారు.అక్క - అన్న మెంటర్షిప్ ప్రోగ్రాం లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున కృత్రిమ మేధస్సు - డిజిటల్ లెర్నింగ్ అన్న అంశంపై అవగాహన కార్యక్రమం ప్రారంభమయ్యింది. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాస్టర్ ట్రైనర్ ఎస్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం అమ్మ - అక్క మెంటార్షిప్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ మెంటర్స్ టీ.దేవన్న, బి.రాజేందర్, ఏ.మనోజ్ కుమార్ లతోపాటు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణానికి

## నిధులు మంజూరు చేయండి



**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 17** మహమ్మద్ అఫ్రోజ్ మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ లేదని, అందుకోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఆ కళాశాల ప్రిన్సిపాల్ నేతృత్వంలో సిబ్బంది వినతి పత్రంను సమర్పించారు. కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం లేదని, దాంతో కళాశాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిని నివారించటానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అధ్వర్యంలో సిబ్బంది వినతి పత్రంను సమర్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో - ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఎస్ఐఆర్-2026పై అవగాహనకు 2కె రన్

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ఎల్కతుర్తి జూన్ 17(జనసముద్రం)** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లలో అవగాహన పెంచేందుకు గురువారం ఉదయం 7:00 గంటలకు 2కె రన్ నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్లలో అవగాహన కోసం చేపట్టే ఈ కార్యక్రమాన్ని హనుమకొండ అదాలత్ సర్కిల్ లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ వరకు 2కె రన్ సాగుతుందని పేర్కొన్నారు.వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# భద్రాచలం తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రవికుమార్.

**జన సముద్రం న్యూస్ జూన్ 18 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



భద్రాచలం మండలం నూతన తాసిల్దార్ గా రెవెన్యూ ఆఫీసులో శ్రీ రవి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన వారికి కుల, ఆర్థిక, నివాస మొదలగు ధ్రువీకరణ పత్రాలు అర్హులైన వారికి అందించడంలో వినియోగదారులకుఎటువంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తానని తాసిల్దార్ రవికుమార్ తెలిపారు

# ఇందిరమ్మ ఇంటి కల సాకారం..

# గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**•పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**చింతపల్లి, జూన్ 17 (జనసముద్రం న్యూస్):**

చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన సందే వెంకటమ్మ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహంలో బుధవారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారి సొంత ఇంటి కలను సాకారం చేస్తోందని అన్నారు. అనంతరం సందే వెంకటమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి, నూతన గృహంలో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, హౌసింగ్ ఏఈ చందు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్, తీదేడు మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, కొర్ర రాంసింగ్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, సర్పంచ్ ఉలుపాల స్వప్న, ఉపసర్పంచ్ ఇడమోని వెంకటయ్య, ధరణిపతి రమణారావు, సందే లక్ష్మయ్య, శివర్ల శంకర్ యాదవ్, మురళి, సందే వెంకటయ్య, నర్సింహ, కలగొని రాజశేఖర్, సైదులు, శివ, రాజు, శ్రీను, అంజయ్య, మీనారావు, కొరివి యాదగిరి, కొండల్, ఇడమోని శంకర్, గంటేల నరేష్, కటపాక వెంకటయ్య, గునమోని శ్రీనివాస్, దాసరి మారయ్య, ఉడుత లింగయ్యతో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పుస్తకాలు పంపిణీ

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 17 :**

ప్రభుత్వం ఉచిత మెరుగైన విద్య అందిస్తుందనీ,యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి తెలిపారు. జూన్ 17 న యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ . పద్మావతి మాట్లాడుతూ కళాశాలలో ఈసారి 64 శాతం ఉత్తీర్ణత సాధించామని విశాలమైన తరగతి గదులున్నాయనీ, ఆర్.ఒ మినరల్ వాటర్ సౌకర్యం కలదనీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారనీ, ఉచిత పుస్తకాలు పంపిణీతో డిజిటల్ బోర్డులద్వారా సి.సి పర్యవేక్షణలో, ఆధునాతన సైన్స్ పరికరాలతో మెరుగైన విద్య అందిస్తున్నామనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామనీ, ఎస్సీ,ఎస్టీ, బి.సి, ఈ.బి.సి, మైనారిటీ స్కాలర్షిప్ సౌకర్యం కలదనీ, విశాలమైన క్రీడా ప్రాంగణం



కలదనీ, జాతీయ స్థాయిలో ప్రముఖ కోచింగ్ సంస్థలైన ఖాన్ అకాడమీ,
ఫిజిక్స్ వాలా జె.ఇ.ఇ మొదలగు పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయనీ, హాజరుకై ముఖ గుర్తింపు ఎఫ్.ఆర్.ఎస్ ఉంటుందనీ , ఎన్.ఎస్.ఎస్ ద్వారా సామాజిక సేవకులుగా తయారవుతారనీ, సర్టిఫికెట్స్ ఉద్యోగాల్లో ఉపపయోగపడుతాయనీ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యోగా, మెడిటేషన్,టెలీమానస్, ఆంటీ డ్రగ్, ఒత్తిడి తగ్గించడానికి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయనీ, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించబడుతాయనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వారికి బిటెక్, ఫార్మసీలలో ఉచిత విద్య అందించబడుతుందనీ కళాశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు చేరాలని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు.

అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, లైబ్రరీ ఇంచార్జీ వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత ,నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ , బోధనేతర సిబ్బంది వి.విమల్ కుమార్ ,కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పలు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**•నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి**

హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ..హత్నూర మండలం బోర్పపట్ల గ్రామంలో టు బి హెచ్ కె కాలనీ వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్.ఆర్.ఇ జిఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను, గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే గ్రామంలోని వ్యవసాయ రహదారుల అభివృద్ధి పనులను ప్రారంభించి రైతులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోర్పట్ల ఎంపీపీఎస్ ఎంపీపీ ఎస్ జెడ్పీహెచ్ఎస్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలలో చేపట్టనున్న



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అలాగే బోర్పట్ల, పాల్పనూర్, గుండ్లమాచునూర్ గ్రామాల విద్యార్థుల కోసం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు అందజేసిన స్కూల్ బస్సును ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, రైతుల



సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు రైతులకు ఉపయోగపడే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గజరాయునివలస జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే గారు చేతుల మీదుగా సైకిల్స్ పంపిణీ చేసిన జె.సి.రాజు మాస్టారు..



బొబ్బిలి నియోజకవర్గం, బాడంగి మండలం, నాయుడువలస గ్రామానికి చెందిన విద్యార్థులు గజరాయునివలస జిల్లా పరిషత్ పాఠశాల 9వ తరగతిలో జాయిన్ అయినందున, వారు నాయుడువలస నుంచి గజరాయునివలస పాఠశాలకు వెళ్లేందుకు ఏడుగురు విద్యార్థులకు జె.సి.రాజు మాస్టరు తన సొంత నిధులతో సైకిళ్లను కొని, ఈరోజు గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) గారు చేతులమీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవి గారు, వైస్ ఎంపీపీ పాలవలస గౌరు గారు, లచ్చుపతుల సత్యం గారు, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు కై ఎమ్మెల్యేను కలిసిన పాలక వర్గం

చేగుంట పట్టణ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని చేగుంట పాలక వర్గ



సభ్యులు, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ని కోరారు.
బుధవారం పట్టణ కేంద్రం లోని అలీ నివాసంలో కలిసి
సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పట్టణ కేంద్రం ఉన్న ప్రధాన సమస్యలు మురికి కాలువలు, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ,సులబ్ కాంప్లెక్స్,పట్టణనికి మంజూరైన రహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తి
చేయించాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో మంజూరు
చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ రఫీ, మొహమ్మద్ ఆరీఫ్, రహిమోద్దీన్,రవి, వంశీ, ఉదయ్, సుకెందర్, అలీ పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో వింజమూర్ గేట్ వద్ద 5 సీసీ కెమెరాల ఏర్పాటు

**భద్రతా చర్యల్లో భాగంగా చింతపల్లి పోలీసుల ప్రత్యేక చొరవ ఎస్సై ముత్యాల రామ్మూర్తి**







**చింతపల్లి, జూన్ 17 (జనసముద్రం న్యూస్):**

చింతపల్లి మండల పరిధిలోని వింజమూర్ గేట్ (ధైరపురి తండా) వద్ద బుధవారం ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచే లక్ష్యంతో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజల సహకారం, భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో భద్రత మరింత మెరుగుపడటంతో పాటు నేరాల నియంత్రణకు దోహదపడుతుందని ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నేరాల నివారణకు పోలీసులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరిస్తూ తమ ప్రాంతాల భద్రతకు తోడ్పడాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా సాగుతుందని పోలీసులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సహకారంతో ఇలాంటి భద్రతా చర్యలను మరింత విస్తరించనున్నట్లు ఎస్సై ముత్యాల రామ్మూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామ్మూర్తి తో పాటు పోలీస్ శాఖ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# తీదేడు తాగునీటి సమస్య పరిష్కారానికి 20 కేఎల్ వాటర్ ట్యాంక్ కోరిన గ్రామస్తులు

**ఎమ్మెల్యే బాలు నాయక్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి**



**చింతపల్లి, జూన్ 17 (జనసముద్రం న్యూస్):**

చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అదనంగా 20 కేఎల్ సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేయాలని గ్రామస్తుల తరఫున దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు గ్రామ ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని తెలిపారు. గ్రామంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి అవసరాలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి సమస్య మరింత తీవ్రంగా మారుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలకు నిరంతరాయంగా, సరిపడా తాగునీరు అందించేందుకు అదనంగా 20 కేఎల్ సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే నూతన వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి, ధరణిపతి రమణారావు, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మర్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, మెరిక శంకరయ్య, సందె దేవయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# మాతృశ్రీ వృద్ధా ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయవాదులు

**జనసముద్రం న్యూస్ అమడగురు 17/6/2026**





సత్యసాయి జిల్లా అమడగూరు మండలంలో గాజులపల్లి వద్ద వెలసిన వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా న్యాయవాది సేవాధికారి సంస్థ కార్యదర్శి వయోవృద్ధులు వేధింపులు నివారణ అవగాహన పై మాట్లాడుతూ అనంతపురం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఎన్ రాజశేఖర్, వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అవగాహన సదస్సులో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎన్ రాజశేఖర్ మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవంగా ఏ రకమైనటువంటి వివక్షకు నిర్లక్ష్యానికి తావు లేకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి అందరిపై ఉందని తెలియజేశారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం వివరిస్తూ వాటిలోని రక్షణలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహేష్, న్యాయవాది, లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సెల్, విజయనగర లా కాలేజీ విద్యార్థులు, అనంతపురము జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సిబ్బంది ప్రభాకర్, ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.



# అఫ్గాన్-ఏపై భారత్-ఏ ఘన విజయం

ముక్కోణపు వన్డే సిరీస్‌లో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్-ఏ అదరగొట్టింది. అఫ్గానిస్థాన్-ఏతో బుధవారం జరిగిన మ్యాచ్ సమష్టిగా రాణించిన భారత్-ఏ 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్ నిషాంత్ సింధు(4/31) నాలుగు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ విజయంతో ఈ ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 319 పరుగుల భారీ స్కోర్ చేసింది. ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 58), తిలక్ వర్మ(75 బంతుల్లో 5 ఫోర్లతో 59), కుమార్ కుశాగ్ర(67 బంతుల్లో 5 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), రుతురాజ్‌గైక్వాడ్(31 బంతుల్లో 4 ఫోర్లతో 30), విప్రజ్ నిగమ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 30) పర్వాలేదనిపించారు. అఫ్గాన్-ఏ బౌలర్లలో ఫరిదూన్, అబ్దుల్లా అహ్మద్‌జై , ఫర్మనుల్లా రెండేసి వికెట్లు తీయగా.. జహీర్ ఖాన్ ఒక వికెట్ పడగొట్టాడు.అనంతరం అఫ్గానిస్థాన్-ఏ 36.5 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. బహీర్ షా(52 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఫైసల్(56 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 46) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో నిశాంత్ సింధు(4/31)తో పాటు యశ్ ఠాకూర్(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. అన్షుల్ కంబోజ్, విప్రజ్ నిగమ్, సూర్యాన్ష్ షెడ్గే, అనుకుల్ రాయ్ తలో వికెట్ తీసారు. ఈ ముక్కోణపు సిరీస్‌లో 4 మ్యాచ్‌ల్లో 2 గెలిచిన భారత్ మెరుగైన రన్‌రేట్‌తో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శ్రీలంక-ఏ, అఫ్గానిస్థాన్-ఏ మధ్య జరిగే ఆఖరి మ్యాచ్ ఫలితంతో ఈ సిరీస్ ఫైనలిస్ట్‌లు ఎవరనేది తేలనుంది. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్-ఏ ఓడితే భారత్-ఏ, శ్రీలంక-ఏ ఫైనల్లో తలపడనున్నాయి. అఫ్గానిస్థాన్-ఏ గెలిస్తే.. మెరుగైన రన్ రేట్ ఉన్న జట్లకు ఫైనల్ బెర్త్ దక్కనుంది. భారత్‌కు మెరుగైన రన్‌రేట్ ఉన్న నేపథ్యంలో ఫైనల్ బెర్త్ ఖరారు అయింది.

# నెదర్లాండ్స్‌పై భారత్ సూపర్ విక్టరీ



మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భారత జట్టు వరుసగా రెండో విజయం సాధించింది. బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 95 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 5 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన నెదర్లాండ్స్ 17.3 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌటైంది. ఆ జట్టులో బాబెట్ డి లీడే 28, హీథర్ సీగర్స్ 21, స్టెర్రే కాలిస్ 18 రన్స్ చేశారు. భారత బౌలర్లలో శ్రీ చరణి 4, షెఫాలీ వర్మ 3, నందని శర్మ 2 వికెట్లు పడగొట్టారు. దీప్తి శర్మ ఒక వికెట్ తీసింది. 17వ ఓవర్‌లో శ్రీ చరణి మూడు వికెట్లు, 18వ ఓవర్‌లో షెఫాలీ వర్మ 2 వికెట్లు తీశారు.

మహిళల టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన (74; 47 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్), షెఫాలి వర్మ (55; 38 బంతుల్లో 10 ఫోర్లు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 115 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. వీరిద్దరూ రెండో వికెట్‌కు 26 బంతుల్లో 47 పరుగులు జోడించారు. అయితే, స్వల్ప వ్యవధిలోనే మంధాన, జెమీమా, యాస్తికా భాటియా (3) ఔటయ్యారు. చివర్లో రిచా ఘోష్ (20*; 8 బంతుల్లో 1 ఫోర్, రెండు సిక్స్‌లు), దీప్తి శర్మ (10*; 2 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో స్కోరు 200 దాటింది. నెదర్లాండ్స్ బౌలర్లలో కరోలిన్ డి లాంగే 2 వికెట్లు.. హీథర్ సీగర్స్, వాన్ డెన్ రాడ్, ఐరిస్ జ్విల్లింగ్ తలో వికెట్ తీశారు.

టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో భారత్ మంచి స్కోరు చేసేలా అవకాశాలు కనిపిస్తున్నాయి. షెఫాలి వర్మ (55; 38 బంతుల్లో 10 ఫోర్లు) హాఫ్ సెంచరీ చేసి ఔటైంది. 12 ఓవర్లు ముగిసేసరికి భారత్ 121/1 స్కోరుతో ఉంది. స్మృతి మంధాన (46*), జెమీమా రోడ్రిగ్స్ (6*) క్రీజులో ఉన్నారు.

నెదర్లాండ్స్‌తో జరుగుతున్న ప్రపంచ కప్ మ్యాచ్‌లో భారత ఓపెనర్లు నిలకడగా ఆడుతున్నారు. స్మృతి మంధాన (24), షెఫాలి వర్మ (26) చక్కగా సమన్వయం చేసుకుంటూ పరుగులు రాబడుతున్నారు. పవర్ ప్లే ముగిసేసరికి భారత్ స్కోరు 59/0. ఆరో ఓవర్‌లో వాన్ డెన్ రాడ్ ఏకంగా ఆరు వైడ్లు వేయడం గమనార్హం.

మహిళల టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఇవాళ నెదర్లాండ్స్‌తో భారత్ తలపడనుంది. టాస్ గెలిచిన నెదర్లాండ్స్ బౌలింగ్ ఎంచుకుంది. అరుంధతి రెడ్డికి విశ్రాంతి ఇచ్చి నందని శర్మను తుది జట్టులోకి తీసుకున్నట్లు భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పేర్కొంది.

భారత్ తుది జట్టు: షెఫాలి వర్మ, స్మృతి మంధాన, యాస్తిక భాటియా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), రిచా ఘోష్ (వికెట్‌కీపర్), దీప్తి శర్మ, శ్రేయాంక పాటిల్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, నందని శర్మ.

నెదర్లాండ్స్ ప్లేయింగ్ ఎ×: హీథర్ సీగర్స్, ఫేబ్ మోల్కెన్‌బోర్, బాబెట్ డి లీడే (కెప్టెన్, వికెట్‌కీపర్), స్టెర్రే కాలిస్, రోబిన్ రిజ్కే, ఫ్రెడెరిక్ ఓవర్‌డిజ్క్, ఐరిస్ జ్విల్లింగ్, వాన్ డెన్ రాడ్, కరోలిన్ డి లాంగే, సిల్వర్ సీగర్స్, ఇసాబెల్ వెగింగ్.

# అల్జీరియాపై మెస్సి హాట్రిక్ గోల్స్



ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హాట్రిక్ కాగా అర్జెంటీనా తరఫున 11వ హాట్రిక్ కావడం విశేషం. ఈ ట్రెబుల్ తో వరల్డ్ కప్‌లో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గోల్స్ చేసిన ప్లేయర్‌గా మెస్సి నిలిచాడు.ఈ మ్యాజికల్ ఈవెనింగ్ మెస్సి లైఫ్ లో చాలా స్పెషల్ గా నిలిచిపోతుంది. మెస్సి 2006 లో జర్మనీ వేదికగా సెర్బియా, మోంటెనెగ్రోపై వరల్డ్ కప్ డెబ్యూ మ్యాచ్ ఆడి గోల్ కొట్టాడు. సరిగ్గా 20 ఏళ్ల తర్వాత అదే రోజున ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. అర్జెంటీనా తరఫున 200వ అప్పీయరెన్స్ ఇచ్చిన ఈ ఎనిమిది సార్లు బ్యాలన్ డి ఓర్ విన్నర్, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తర్వాత ఐదు వేర్వేరు వరల్డ్ కప్ ఎడిషన్లలో గోల్స్ చేసిన సెకండ్ ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. ఈ హాట్రిక్ తో మెస్సి వరల్డ్ కప్ టోటల్ గోల్స్ సంఖ్య 16కు చేరింది. జర్మనీ లెజెండ్ మిరొస్లావ్ క్లోజ్ చాలా కాలంగా మెయింటైన్ చేస్తున్న ఆల్ టైమ్ గోల్ స్కోరింగ్ (16 గోల్స్) రికార్డును మెస్సి సమం చేశాడు. అర్జెంటీనా డిఫెన్స్ టైటిల్ రేసులో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో మెస్సి ఈ రికార్డును బ్రేక్ చేయడం చాలా ఈజీ అని అనిపిస్తోంది.మెస్సి సృష్టించిన విధ్వంసం వల్ల ఇతర ఫుట్‌బాల్ స్టార్స్ చేసిన అద్భుతాలు మరుగునపడిపోయాయి. ఫ్రాన్స్ ఫార్వర్డ్ ప్లేయర్ కిలియన్ ఎంబాపె సైతం సెనెగల్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసి తన టీమ్‌ను 3-1 తో గెలిపించాడు. ఎంబాపె వరల్డ్ కప్‌లో తన టోటల్ గోల్స్ సంఖ్యను 14కు చేర్చి వెస్ట్ జర్మనీ గ్రేట్ గెరార్డ్ ముల్లర్ సరసన ఫోర్త్ ప్లేస్ లో నిలిచాడు. ఇటు నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్ కూడా ఇరాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ కొట్టి తన టీమ్‌కు 4-1 తో బిగ్ విక్టరీ అందించాడు. కానీ ఆ నైట్ మాత్రం కంప్లీట్‌గా అర్జెంటీనా ఐకాన్ మెస్సినే తన మాయతో హైజాక్ చేశాడు.అర్జెంటీనా టీమ్ కాన్సాస్ సిటీకి వచ్చినప్పటి నుంచి అక్కడ 'మెస్సి మేనియా' పీక్స్‌కు చేరింది. ఆరోహెడ్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నీ మెస్సి ఫ్యాన్స్‌తో కిక్కిరిసిపోయాయి. ఐకానిక్ నంబర్ 10 జెర్సీలు వేసుకున్న వేలాది మంది ఫ్యాన్స్ నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ కు హోమ్ గ్రౌండ్ అయిన ఈ స్టేడియాన్ని బ్లూ అండ్ వైట్ కలర్‌తో నింపేశారు. రోసారియో నుంచి వచ్చిన తమ హీరోను పొగుడుతూ పాటలు పాడుతూ స్టేడియంలో హోరెత్తించారు. అమెరికాలో మెస్సి క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో ఈ మ్యాచ్ ప్రజెంటేషన్

# సెనెగల్‌పై ఫ్రాన్స్ ఘన విజయం



ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ దశలో భాగంగా న్యూజెర్సీ వేదికగా జరిగిన పోరులో ఫ్రాన్స్ 3-1 తేడాతో సెనెగల్‌పై ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో రెండు అద్భుతమైన గోల్స్‌తో మెరిసిన ఎంబాపె, జట్టును గెలిపించడమే కాకుండా ఫుట్‌బాల్ దిగ్గజాల రికార్డులను తిరగరాస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఫస్టాఫ్‌లో సెనెగల్ జట్టు ఫ్రాన్స్‌కు గట్టి సవాలు విసిరింది. కానీ, సెకండాఫ్‌లో ఎంబాపె వ్యూహంతో ఫ్రాన్స్‌ను విజయం వరించింది. సెనెగల్ జట్టు చాలా పక్కా ప్రణాళికతో బరిలోకి దిగింది. ఫ్రాన్స్ కెప్టెన్ కిలియన్ ఎంబాపెను కట్టడి చేయడమే లక్ష్యంగా ఆడింది. ఫలితంగా ఫస్టాఫ్ ముగిసేసరికి ఎంబాపె కేవలం 14 సార్లు మాత్రమే బంతిని తాకగలిగాడు. దీనితో మొదటి 45 నిమిషాల ఆట ఒక గోల్ నమోదు కాకుండానే ముగిసింది. ఇక సెకండాఫ్‌లో ఫ్రాన్స్ జట్టు పక్కా వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టింది. ఎంబాపె ఒక్కసారిగా తన వేగాన్ని పెంచాడు. 66వ నిమిషంలో జూల్స్ కౌండే నుంచి అందిన ఒక అద్భుతమైన త్రూ-బాల్‌ను ఎంబాపె ఆధీనంలోకి తీసుకున్నాడు. అంతవరకు పెనాల్టీ బాక్స్‌లో బంతిని నియంత్రించడానికి ఇబ్బంది పడిన ఎంబాపె ఈసారి మాత్రం ఎలాంటి పొరపాటు చేయలేదు. అత్యంత చాకచక్యంగా బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపి ఫ్రాన్స్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు.

తొలి గోల్ వచ్చిన ఉత్సాహంలో ఫ్రాన్స్ మరింత దూకుడు పెంచింది. కొద్దిసేపటికే బ్రాడ్లీ బార్కోలా మరో గోల్ సాధించాడు. దీంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2-0కు చేరింది. మ్యాచ్ దాదాపు ముగింపునకు వచ్చేసింది అనుకుంటున్న తరుణంలో, ఇంజూరీ టైమ్‌లో సెనెగల్ ప్లేయర్ గోల్‌గా మలిచాడు. దీంతో స్కోరు 2-1 గా మారి మ్యాచ్‌లో ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగింది. దీంతో ఆ మ్యాచ్ డ్రా అవుతుందేమోనన్న ఆందోళనలో ఫ్రాన్స్ అభిమానులు ఉన్నారు. అయితే సెనెగల్ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. ఫ్రాన్స్ ఎదురుదాడికి దిగింది. ఎంబాపె కొట్టిన లాంగ్-రేంజ్ షాట్ నెట్‌లోకి దూసుకెళ్లింది. ఈ అద్భుతమైన గోల్‌తో ఫ్రాన్స్ 3-1తో విజయాన్ని ఖరారు చేసుకుంది.ఈ మ్యాచ్‌లో సాధించిన రెండు గోల్స్ ద్వారా కిలియన్ ఎంబాపే ప్రపంచకప్ చరిత్రలో సరికొత్త మైలురాళ్లను అధిగమించాడు. ఫ్రాన్స్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా ఇప్పటివరకు ఒలివియర్ గిరౌడ్ పేరిట ఉన్న రికార్డును ఎంబాపె బద్దలు కొట్టాడు. గిరౌడ్ 137 మ్యాచ్‌ల్లో 57 గోల్స్ సాధించగా, ఎంబాపే కేవలం 99 మ్యాచ్‌ల్లోనే 58 గోల్స్ మార్కును అందుకొని ఫ్రాన్స్ ఆల్-టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

ఈ మ్యాచ్‌కు ముందు ఎంబాపె ప్రపంచకప్‌లలో 12 గోల్స్‌తో బ్రెజిల్ లెజెండ్ పెలే సరసన ఉన్నాడు. కానీ ఈ మ్యాచులో చేసిన రెండు గోల్స్‌తో పెలేను, అలాగే అర్జెంటీనా స్టార్ లీనల్ మెస్సీని వరల్డ్ కప్ ఆల్-టైమ్ స్కోరింగ్ చార్ట్‌లో వెనక్కి నెట్టేశాడు.

ప్రపంచకప్ టోర్నమెంట్లలో ఫ్రాన్స్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన దిగ్గజ ఆటగాడు జస్ట్ ఫాంటైన్ రికార్డును సైతం అధిగమిస్తూ, ఎంబాపే తన ఖాతాలో 14 వరల్డ్ కప్ గోల్స్ వేసుకున్నాడు. ఈ ఘనతతో అతను ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన జర్మనీ ఆటగాడు మిరోస్లావ్ క్లోజ్ (16 గోల్స్) ఆల్-టైమ్ రికార్డుకు కేవలం రెండు గోల్స్ దూరంలో నిలిచాడు. సెనెగల్‌పై విజయం తర్వాత ఆ జట్టు కెప్టెన్, స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రపంచకప్ లాంటి సుదీర్ఘ ప్రయాణానికి తమ జట్టు పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రకటించాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఎంబాపె తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టాడు. "టోర్నమెంట్‌ను విజయంతో ప్రారంభించడం ఎప్పుడూ చాలా ముఖ్యం. మా ముందున్న మార్గం చాలా పెద్దది. కానీ మేము దేనికైనా సిద్ధంగా ఉన్నాం," అంటూ జట్టులో సరికొత్త జోష్ నింపాడు.

# నాగ్ అశ్విన్‌కు కోపం రాదా?'కల్కి2'.. సుమతి పాత్రలో ఎవరు?సమాధానాలివే!





నలుగురు ఉండే మన ఇంట్లో చిన్న చిన్న విషయాలకే ఒకరిపై ఒకరు అరుచుకుంటాం. కోపం కట్టలు తెంచుకుంటుంది. అరవడంతో మొదలై, చేయి చేసుకోవడం వరకూ వెళ్తుంది. మరి వందల కోట్లు, వందల మంది వ్యక్తులతో కలిసి పనిచేస్తూ సినిమాలు తీస్తున్న దర్శకులు సెట్స్‌లో ఎలా ఉంటారు?అనుకున్న సమయానికి పని అవ్వకపోతే ఎలా వ్యవహరిస్తారు? వాళ్ల కోపం ఎలా ఉంటుంది? ఇదే ప్రశ్నను దర్శకుడు నాగ్ అశ్విన్‌ను అడిగితే చాలా కూల్‌గా సమాధానమిచ్చారు. 'సింగ్ గీతం' ప్రమోషన్స్‌లో భాగంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు.

### కోపగించుకోవడంలో అర్థం లేదు..

"కచ్చితంగా కోపం వస్తుంది. అయితే, చుట్టూ ఉన్నవారిపై దాన్ని ప్రదర్శించకుండా ఉండటానికి ప్రయత్నిస్తుంటా. సాధ్యమైనంత వరకూ ఓపిగ్గా వ్యవహరిస్తా. అందుకు రెండు కారణాలు ఉన్నాయి. ఒకవేళ నేను సెట్‌లో ఎవరిపైనైనా కోపగించుకోవడం, తిట్టడం చేస్తే పని వాతావరణం దెబ్బతింటుంది. ఇతర ఇబ్బందులు తలెత్తుతాయి. రెండోది ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యంతో మన కోసం పనిచేస్తున్న వారే. సెట్‌లో వంద విషయాలు జరుగుతున్నప్పుడే ఎక్కడో ఓ చోట తప్పు జరుగుతుంది. అసిస్టెంట్‌లు, మేనేజర్‌లపై అరవడం చాలా సులభం. అయితే, అందులో పాయింట్ లేదు. ఇతరులను నిందించడం కన్నా, సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం ముఖ్యం. సమస్యను ముందుగా గుర్తించనందుకు నాపై నాకే ఎక్కువ కోపం వస్తుంది. 'అబ్బా ఇలా జరుగుతుందని తెలుసు కదా! ముందే చెప్పాల్సింది' అనుకుంటా" అని అన్నారు.

### సుమతి పాత్ర ఉంటుంది..

ఇక 'కల్కి 2' గురించి కూడా ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. "కల్కి2' ప్రస్తుతం రెండు షెడ్యూల్స్ అయింది. రెండు మూడు నెలల్లో రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నాం. ఆ తర్వాత విరామం లేకుండా షూటింగ్ పూర్తి చేయాలన్న ఆలోచన ఉంది. దీపిక పదుకొణె లేరు కాబట్టి, సుమతి పాత్ర తీసేయడానికి లేదు. ఎందుకంటే 'కల్కి'కి జన్మనిచ్చేది ఆమె కదా! ఆ పాత్ర మార్చడానికి లేదు కానీ, నటిని మార్చవచ్చు. ఈ విషయంలో ఇంకా ఎవరినీ అనుకోలేదు"

### ముందుగా సిద్ధమవ్వాలి..

"ఒక సినిమా వాయిదా పడటానికి చాలా కారణాలు ఉండవచ్చు. అనుకున్న సమయానికి పూర్తవ్వాలంటే షూటింగ్‌కు ముందు తగిన సన్నద్ధత కూడా ఉండాలి. రీషూట్‌లు లేకుండా చూసుకోవాలి. 'సింగ్ గీతం' విషయంలో ముందుగా అసిస్టెంట్ డైరెక్టర్ రిహార్సల్స్ చేయించారు. ఆ తర్వాత సింగీతం శ్రీనివాస్‌గారు కూడా ముందస్తు సాధనలో పాల్గొన్నారు. దీంతో చాలా త్వరగా షూటింగ్ పూర్తయింది" అని నాగ్ అశ్విన్ వెల్లడించారు.

# ప్రత్యేక సెట్లో 'లవ్ అండ్ వార్'కు ఏర్పాట్లు

బాలీవుడ్ కథానాయకుడు రణ్‌బీర్ కపూర్, అలియా జంటగా తెరకెక్కుతోన్న చిత్రం 'లవ్ అండ్ వార్'. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా సెట్లో మళ్లీ సందడి మొదలైంది. కొద్దిరోజుల విరామం తర్వాత జూన్ 18 నుంచి చిత్రీకరణ తిరిగి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఓ పాట చిత్రీకరణకు ముంబయి శివార్లలో భారీ సెట్‌ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిసింది. ఈ సన్నివేశాలను రణ్‌బీర్, అలియా, విక్కీ కౌశల్‌తో పాటు 200 మంది నృత్యకారులపై తెరకెక్కించనున్నట్లు సమాచారం. రణ్‌బీర్ కపూర్ నటించిన రామాయణ చిత్రం ఈ ఏడాది చివర్లో విడుదలకు సిద్ధంగా ఉండటంతో 'లవ్ అండ్ వార్' చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరిలో విడుదల చేయనున్నట్లు సినీవర్గాల సమాచారం.






# కార్తిక్ ఆర్యన్‌తో శార్వరి?

'మై వాపస్ ఆవుంగా'తో థియేటర్లలో సందడి చేస్తోంది బాలీవుడ్ కథానాయిక శార్వరీ వాఘ్. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపుతున్న ఈ భామ.. ఇప్పుడు మరో అవకాశాన్ని తన ఖాతాలో వేసుకున్నట్లు తెలుస్తోంది. హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో దర్శకుడు లవ్ రంజన్ ఓ సినిమాని తెరకెక్కిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలొస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కార్తిక్ సరసన నటించేందుకు శార్వరీ వాఘ్‌ను ఎంపిక చేసిందట చిత్రబృందం. యువతను ఆకట్టుకునే చిత్రాలను తెరకెక్కించిన లవ్‌రంజన్‌తో పనిచేయడానికి శార్వరి కూడా ఉత్సాహంగా ఉందని, ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది ఆఖర్లో చిత్రీకరణను ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

# జైలర్ డైరెక్టర్‌తో.. సూర్య50?



కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ.. వైవిధ్యమైన పాత్రలతో సినీప్రియుల్ని అలరిస్తుంటారు కథానాయకుడు సూర్య. ఇటీవలే 'వీరభద్రుడు' సినిమాతో హిట్ అందుకున్నారు. ఆయన త్వరలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో థియేటర్లలో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా తన 50వ చిత్రం కోసం 'జైలర్' సినిమా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌తో చేతులు కలిపారని తెలిసింది. త్వరలోనే ఈ చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. సూర్య ప్రస్తుతం 'రోమాంచకం', 'ఆవేశం' ఫేమ్ దర్శకుడు జీతూ మాధవన్ తెరకెక్కిస్తున్న 'సూర్య 47' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. నెల్సన్ కూడా 'జైలర్ 2' సినిమాతో బిజీగా ఉన్నారు.

# పెద్ద కుమారుడి చిత్రానికి ధనుష్ దర్శకత్వం!



ఒకవైపు నటిస్తూనే దర్శకుడిగానూ సత్తా చాటుతున్నారు ప్రముఖ కథానాయకుడు ధనుష్. ఇటీవల ఆయన హీరోగా నటిస్తూ.. స్వయంగా తెరకెక్కించిన 'రాయన్' సెట్లో ఆయన పెద్ద కుమారుడు యాత్ర కెమెరాను ఆపరేట్ చేస్తూ కనిపించటంతో త్వరలో నటుడిగా రంగప్రవేశం చేయనున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా యాత్ర ప్రధాన పాత్రలో ఓ మాస్ కమర్షియల్ కథ రూపొందుతున్నట్లు, ఈ చిత్రానికి త్వరలో లుక్ టెస్ట్ షూట్ జరగనుందని తమిళ సినీవర్గాల సమాచారం. ఈ చిత్రానికి ధనుష్ దర్శకత్వం వహించనున్నట్లు వార్తలొస్తున్నాయి.

# జోడీ కట్టేదెవరు?

కథానాయకుడు రామ్ పోతినేని తన కొత్త సినిమా కోసం స్వయంగా మెగాఫోన్ చేతపట్టారు. ఈ నెలలోనే చిత్రీకరణ ప్రారంభమవుతోంది. రాపో సినిమాటిక్స్ పతాకంపై కృష్ణ పోతినేని నిర్మిస్తున్న ఈ సినిమా స్టైలిష్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. వీర అనే యువకుడి పాత్రలో సందడి చేయనున్నారు రామ్. ఆయన 23వ సినిమా ఇది. కొన్ని రోజులుగా కథానాయిక ఎంపికకు సంబంధించిన కసరత్తులు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కయాదు లోహర్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ఇదివరకు శ్రీనిధిశెట్టి పేరు కూడా తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని డిసెంబరులో విడుదల చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నారు రామ్. త్వరలోనే కథానాయిక ఎంపికపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.






జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,జూన్ 18,2026

# ఒంటిమిట్టలో లారీ ఆటో డి ఆటో డ్రైవర్ మృతి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 17:**

ఒంటిమిట్ట రాములోరికళ్యాణ వేదిక మొదటి గేటు వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒంటిమిట్టకు చెందిన ఆటో డ్రైవర్ షేక్ మహమ్మద్ రఫీ(40) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో లో ప్రయాణిస్తున్న మరో మహిళ తీవ్రంగా గాయపడింది. గాయపడిన మహిళను 108లో చికిత్స నిమిత్తం కడప రిమ్స్కు తరలించారు ఒంటిమిట్ట నుంచి భాకరాపేట వైపు ప్రయాణిస్తున్న ఆటో కడప ఇప్పుడు నుంచి తిరుపతి వైపు వెళ్తున్న లారీ ఢీకొన్నాయి. ఆటో డ్రైవర్ షేక్ మహమ్మద్ రఫీ మూడు సంవత్సరాల క్రితం కువైట్ పోయి ఇండియాకు తిరిగి వచ్చాడు జీవనోపాధిని కోసం ఆటో తోలుకుంటున్నాడు షేక్ రఫీకి భార్య ముగ్గురు సంతానం ఉన్నారు. షేక్ మహమ్మద్ రఫీ పూర్తి పట్ల ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# ఈనెల 18న ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే -: కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, జూన్ 17: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 18న ఉద్యోగుల గ్రీవెన్స్ డే, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఈనెల 18వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలు తమ సమస్యలు, వినతులను నేరుగా జిల్లా యంత్రాంగం Cదృష్టికి తీసుకురావడానికి ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ఇందుకు సంబంధించి ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తుగా ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు సమాచారం అందించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,జూన్18**

పారిశుద్ధ్యం కార్మికులకు అవగాహన సదస్సు 70 వ వార్డు డ్రైవర్స్ కాలని ద్రోణం సత్యనారాయణ కళ్యాణ మండపం లో నిర్వహించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. జివియంసి గాజువాక జోన్ 70, 71వ వార్డు పారిశుద్ధ్యం కార్మికులు, గొలగాని అప్పారావు, సూపర్వైజర్స్, మేస్త్రిలు, సెక్రటరీలు, ఇన్స్పెక్టర్ తాతారావు, తదితరులు పాల్గొన్నారు. తడి – పొడి – ప్రమాదకరం చెత్త సేకరణ మరియు ఎలక్ట్రానిక్ చెత్త గా నాలుగు రకాలు విభజించి స్వీకరించాలన్నారు. వాటి వివరాలు ప్రతి ఒక్క కార్మికుడు, కార్మికురాలు కు తెలియజేశారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స, వాటి నివారణ చర్యలు వివరించారు.




సేఫ్టీ పరికరాలు వాటి అవసరాలు తెలిపారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ పథకాల ఇన్సూరెన్స్ పాలసీ కోసం వివరించారు. ఊరు బాగుండాలి అందులో ఉన్న మనం, తోటి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి. చెత్త లేని పట్టణం, రాష్ట్రం గా ఉండాలి అనే దృఢ సంకల్పం కల్గి ఉండాలన్నారు.

# రేపు పండుగలా విజయోత్సవ సభ ..!



- భారీ బహిరంగ సభకు తరలిరండి..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 17**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల ప్రజారంజక సుపరిపాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని, మూడో ఏడాదిలో అడుగుపెడుతున్న శుభసందర్భంగా ఈ నెల 19, శుక్రవారం ఉదయం 10 గంటలకు మాచర్ల పట్టణంలోని శ్రీనివాస మహల్ సెంటర్ నందు నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో నిర్వహించే విజయోత్సవ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా ఉదయం 9 గంటలకు అతిరథ మహారథులతో శ్రీశైలం రోడ్డులోని పెద్దాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. అనంతరం సభ ప్రాంగణం వద్ద వివిధ రకాల ప్రభుత్వ స్టాల్స్ ను పరిశీలించి, ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపేలా వివిధ కార్యక్రమాలు, కూటమి పార్టీల పెద్దల ప్రసంగాలు ఉంటాయని వివరించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే విజయోత్సవ సభకు ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు,అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరూ భక్తులు బుధవారం రూ.2,01,116 /- కి హైదరాబాద్ చెందిన నిడుముక్కల గంగాధర్ రావు రూ.1,00,000/- మరొక దంపతులు ఏలూరు, సత్రంపాడుకి చెందిన పెద్ది శ్రీ ప్రియ కుటుంబ సభ్యులు రూ.1,01,116/-విరాళాన్ని ద్వారా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఈవో వి త్రినాధరావు, ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



# శ్రీవారి ఉచిత ప్రథమ చికిత్స కేంద్రానికి 2,000 మందికి సరిపడా మందులు విరాళం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి నడక మార్గంలో వచ్చే భక్తుల కోసం, తెనాలికి చెందిన దాత ఏవి. సాంబశివరావు సుమారు 2,000 మందికి సరిపడా మందులను బుధవారం విరాళంగా అందజేశారు.

తన తల్లిదండ్రులు కీర్తిశేషులు వీరరాఘవయ్య, కనక రత్నమ్మ జ్ఞాపకార్థం ఈ మందులను ఏపీఎస్ఆర్టీసీ కార్గో ద్వారా పంపారు. దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు మరియు డాక్టర్ ఆర్. రాజేంద్రప్రసాద్ దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులకు కల్పిస్తున్న ఈ సదుపాయం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్వర్ణాల చెరువులో సామూహిక యోగాకు విశేష స్పందన

- ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి
- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు
- ఆకట్టుకున్న విద్యార్థుల యోగా ప్రదర్శనలు

**నెల్లూరు, జూన్ 17 : జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సాధ్యమవుతాయని చాటి చెబుతూ నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

యోగాంధ్ర2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇరుగాలమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అధిక సంఖ్యలో యోగాభ్యాసకులు పాల్గొని యోగాసనాలు ఆచరించగా, స్వర్ణాల చెరువు పరిసరాలు యోగా సాధకులతో కళకళలాడాయి.

జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ దేవరకొండ సుజాత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరాలలో యోగా ఒకటని పేర్కొన్నారు. మనసును శరీరంతో అనుసంధానించే అద్భుత ప్రక్రియ యోగ అని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా నలుమూలలకు విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల దినచర్యలో యోగాను భాగం చేయడమే యోగాంధ్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. యోగా సాధన ద్వారా అనేక







అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని పేర్కొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించనున్న భారీ సామూహిక యోగా కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూజిల్లా పరిషత్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడం, ఒత్తిడి పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. పరిపూర్ణ ఆరోగ్యానికి యోగా ఒక గొప్ప సాధనమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగాను తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు.

ఆకట్టుకున్న యోగాసనాలు

జాతీయస్థాయి యోగా కోచ్, జడ్జి పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ప్రతి ఆసనానికి ఉన్న ప్రత్యేక ప్రయోజనాలను వివరిస్తూ ఆమె చేసిన ప్రదర్శన యోగాపై పాల్గొన్న వారిలో మరింత ఆసక్తిని పెంచింది. అవెన్యూ, రెయిన్‌బో పాఠశాలల విద్యార్థులు హేమిత, తన్మయి, తన్వి, తేజ ప్రదర్శించిన యోగాసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ సందర్భంగా గోల్డ్ మెడలిస్టులు ప్రసన్న, కావ్య, యోగాభ్యాసకులు నీరజ, తేజతో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జాయింట్ కలెక్టర్ ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ఎం శేఖర్ రాజు, ఐటిడిఏ పీవో శ్రీనివాసరావు, ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, జిల్లా పర్యాటక శాఖ అధికారి అలీ అస్గర్, డీసీఓ గురప్ప, డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి..

## ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా పారదర్శకంగా సవరణలు చేపట్టాలని అధికారులకు ఆదేశం





**జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా,జూన్17 వ తేదీ**

ఏలూరు మండలం చోదిమెళ్ల గ్రామంలో చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ,కొత్త ఓటర్ల నమోదు, మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న పనితీరును సమీక్షించి, ఓటరు జాబితాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి పారదర్శకతతో సవరణలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, ప్రజల నుండి వచ్చే అభ్యర్థనలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత కీలకమని,ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు.

కలెక్టర్ వెంట జిల్లాపరిషత్ సీఈవో పి. జగదాంబ, నగర పాలక సంస్థ కమిషనర్ ఏ. భానుప్రతాప్, తహసీల్దార్ కె. గాయాత్రిదేవి తదితరులు ఉన్నారు.

# టీనేజ్ ప్రెగ్నెన్సీ నివారణపై విస్తృత అవగాహన పెంచాలి నెల్లూరు ఆర్డీఓ:-ఎస్. అనూష

**నెల్లూరు, జూన్, 17 జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టీనేజ్ ప్రెగ్నెన్సీ నివారణ అంశంపై అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, (ఎస్‌హెచ్‌జి) గ్రూపు సభ్యులు మరియు సూపర్వైజర్లకు బుధవారం నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలోశిక్షణకార్యక్రమంనిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో ఎస్. అనూష మాట్లాడుతూ జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ కేసులను తగ్గించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, స్లమ్ ప్రాంతాలలో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు విద్యాపరమైన దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులను కూడా ఈ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి బి సురేష్ గారు మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ గురించి,







చైల్డ్ మ్యారేజ్ నష్టాలు గురించి చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి, బాలలకు ఎటువంటి సమస్య వచ్చినా ఈ నెంబర్కు కాల్ చేసిన వెంటనే ప్రభుత్వం నుంచి సహాయం అందుతుందని తెలియజేయడం జరిగింది.పోలీసు శాఖ ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ పోక్సో చట్టం, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు మరియు వాటి అమలుపై అవగాహన కల్పించగా, డిప్యూటీ ఎంపీడీవో శ్రీమతి పద్మజ టీనేజ్ ప్రెగ్నెన్సీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ . వెంకటలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో. శ్రీమతి పద్మజ, ఎస్ఐ. శ్రీ అనిల్ రెడ్డి, ఏ హెచ్ టి యు ఏఎస్ఐ శ్రీహరి, జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసీపీఓ) బి. సురేష్, ఐసీపీఎస్ సిబ్బంది, ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు ఎస్ హెచ్జి సభ్యులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంలో పీఎండీఎస్ విధానం రైతులకు లాభదాయకం

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 17**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో ప్రకృతి వ్యవసాయకార్యక్రమాలఅమలును పరిశీలించేందుకు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డీపీఎం) శ్రీ వెంకట మోహన్ గారు, రీజియన్ కన్సల్టెంట్ శ్రీ చంద్రశేఖర్ క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా బండపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీ నాగరాజు గారి బయో రిసోర్స్ సెంటర్ (బీఆర్‌సీ)ను సందర్శించి వివిధ పంటల విత్తనాలకు చేపడుతున్న సీడ్ పెల్లెటైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం చిట్లూరు గ్రామానికి చెందిన రైతు శ్రీ నరేంద్రరెడ్డి గారి క్షేత్రంలో అమలు చేస్తున్న హాఫ్ మూన్ మోడల్, డీఆర్‌పీఎం మరియు వర్షాధార పీఎండీఎస్ నమూనాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో పీఎండీఎస్ విధానం రైతులకు ఎంతో లాభదాయకమని తెలిపారు.



వర్షాలు ప్రారంభం కాకముందే పెల్లెటైజేషన్ చేసిన విత్తనాలను విత్తడం ద్వారా తొలి వర్షాలను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని, మొలక శాతం పెరగడంతో పాటు పంటల ఎదుగుదల మెరుగుపడుతుందని వివరించారు.

అలాగే డీఆర్‌పీఎం నమూనా ద్వారా కరవు పరిస్థితులను ఎదుర్కోవడంతో పాటు నేలలో తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. హాఫ్ మూన్ నిర్మాణాలు వర్షపు నీటిని క్షేత్రంలోనే నిల్వ చేసి పంటలకు అవసరమైన తేమను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడే తక్కువ వర్షపాతంపరిస్థితులనుఎదుర్కొనేందుకు పీఎండీఎస్, సీడ్ పెల్లెటైజేషన్, డీఆర్‌పీఎం వంటి ప్రకృతి వ్యవసాయపద్ధతులు రైతులకు ఉపయోగపడతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఏ శ్రీమతి యశోద , ఎం.టి. మధుకర్ ఎం.టి.ఎల్. భూపాల్ రెడ్డి రైతులు,మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘ నేత గ్రంధి బాబి మృతి



మొగల్తూరు జూన్ 17,జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

పశ్చిమగోదావరిజిల్లా మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘ నాయకుడు గ్రంధి బాబి ఆకస్మిక మృతి స్థానికంగా విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రంధి బాబి మంగళవారం రాత్రి తన గదిలో నిద్రించేందుకు వెళ్లారు. అయితే బుధవారం ఉదయం నుంచి ఆయన బయటకు రాక పోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. గది నుంచి దుర్వాసన రావడంతో డోర్ తెరిచి చూడగా గ్రంధి బాబి మృతి చెందినట్లు తెలిపారు.

గ్రంధి బాబి మృతి వార్త తెలిసిన వెంటనే బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకునినివాళులర్పించారు. బావి మృతి పట్ల మొగల్తూరు గ్రామంలో వ్యాపారవేత్తలు తమ దుకాణాల్ని మూసివేశారు. మొగల్తూరు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించి ప్రజా అభిమానాన్ని పొందిన వ్యక్తిగా గ్రామస్తులు అభివర్ణించారు.

# వరికెపూడిశెల ప్రాజెక్టు కు గ్రీన్ సిగ్నల్

## కూటమి ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి



వరికెపూడిశెల



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
వెల్దుర్తి మండలం, జూన్ 16;

పల్నాడు మెట్ట ప్రాంతాల సాగునీటి కల సాకారమయ్యే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం మంచి శుభ పరిణామం అని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

పల్నాడు రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వరికెపూడిశెల ఎత్తిపోతల పథకం పైప్ లైన్ నెట్వర్క్ పనులను వేగవంతం చేస్తూ ప్రభుత్వం బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పల్నాడు జిల్లా లోని కారంపూడి, వెల్దుర్తి, దుర్గి, మాచర్ల మండలాల్లో పైపులైన్ ద్వారా సాగునీటి సరఫరా కు మార్గం సుగమం అవుతుందని శివారెడ్డి అన్నారు. పైపులైన్ ఏర్పాటుకు భూసేకరణ కోసం ముందస్తుగా 63.14 కోట్లు నిధులు కేటాయించటం హర్షించదగ్గ విషయం అన్నారు.

# వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం కోసం పైప్ లైన్ నిర్మాణానికి 63.14 కోట్ల పరిపాలనా అనుమతి



వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం జరిగే ప్రాంతం.

జనసముద్రంన్యూస్, మాచర్ల,
వెల్దుర్తి, పల్నాడు జిల్లా, జూన్ 17;

వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పై జి.ఓ.ఆర్.టి. నెం.334 (17-06-2026) ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారెంపూడి మండలాల్లో పైపుల పంపిణీ నెట్‌వర్క్ (Piped Distribution Network) ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. అలాగే ఈ పైపులైన్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ.63.14 కోట్ల పరిపాలనా అనుమతి (Administrative Sanction) మంజూరు చేసింది.

**ముఖ్యాంశాలు**

- వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పరిధిలో పైపుల పంపిణీ నెట్‌వర్క్ వేయడానికి ప్రభుత్వం అధికారిక అనుమతి ఇచ్చింది.
- భూసేకరణ (ల్యాండ్ అక్విజిషన్) కోసం రూ.63.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.
- మొదట చీఫ్ ఇంజనీర్ రూ.88 కోట్లకు ప్రతిపాదన పంపగా, ప్రభుత్వం ప్రస్తుతం భూసేకరణ భాగానికి మాత్రమే "ఇన్ ప్రిన్సిపల్"గా రూ.63.14 కోట్లు ఆమోదించింది.
- ఈ పనులను అమలు చేయడానికి కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.
- ఆర్థిక శాఖ (ఫైనాన్స్ డిపార్ట్మెంట్) సమ్మతితో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి.




# మదనపల్లెకు చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

## ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి : ఎస్. నిసార్ అహమద్

జనసముద్రం న్యూస్, మదనపల్లె, జూన్ 17 :



2024 ఎన్నికల సందర్భంగా మదనపల్లె ప్రజలకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా వాటి అమలుపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్ తీవ్రంగా ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజల ఆశలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన పేర్కొన్నారు .

20వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి మదనపల్లెకు విచ్చేయనున్న సందర్భంగా మదనపల్లెలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్. నిసార్ అహమద్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలో మదనపల్లె అభివృద్ధికి సంబంధించి టీడీపీ అధినేత శ్రీ చంద్రబాబు నాయుడు అనేక కీలక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వాటిలో ముఖ్యంగా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు, టమోటా రైతులకు మేలు చేసే విధంగా ఆధునిక కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, హంద్రీనీవా ద్వారా సాగు మరియు తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం, పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధి, మదనపల్లెరామసముద్రంనిమ్మనపల్లి రహదారుల విస్తరణ వంటి అంశాలపై ప్రజలకు హామీలు ఇచ్చారని తెలిపారు.

అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలుపై ఎలాంటి చర్యలు కనిపించడం లేదని, మదనపల్లె అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టారని ఆయన విమర్శించారు. రైతులు, నిరుద్యోగ యువత, సాధారణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు.

మాజీ మునిసిపల్ చైర్మన్ వి . మనూజా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికలసమయంలోచెప్పిన మాటలను మరచిపోయి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.

వై ఎస్ ఆర్ సి పి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి .యస్ . రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె ప్రజలు ఆశించిన అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సాగు మరియు తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మదనపల్లె ప్రజలు అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు.

మాజీకౌన్సిలర్ గుండ్లూరు రఫీ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణలో చూపించాలని సూచించారు. లేకపోతే ప్రజలు తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు.

# దశాబ్ధాల కల సాకారానికి చారిత్రాత్మక అడుగుపడింది..!




జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి, జూన్ 17:

కూటమి ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతో ఏడు దశాబ్దాల పల్నాడు ప్రజల కల సాకారానికి అడుగులు పడ్డాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని రైతుకు ఇచ్చిన హామికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. రైతుల చిరకాల కోరికను కూటమి ప్రభుత్వం తీర్చిందన్నారు.

వెల్దుర్తి,మాచర్ల,దుర్గి, కారంపూడి మండలాల్లో సాగునీటి పైపు లైన్ పనులు చేపట్టేందుకు అవసరమైన భూ సేరకణకు ప్రభుత్వం రూ. 63.14



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Water Resources Department – Krishna Delta System - Permission for laying the piped distribution network under the Varikapudisela Lift Irrigation Scheme in Veldurthy, Durgi, Macherla and Karempudi Mandals of Palnadu District and also Administrative sanction for Land Acquisition for laying of piped distribution network under Varikapudisela Lift Irrigation scheme in Veldurthy, Durgi, Macherla and Karempudi Mandals of Palnadu District for an amount of Rs.63.14 Crores - Accorded – Orders - Issued.

WATER RESOURCES (PROJECTS-II) DEPARTMENT

G.O.RT.No.334 — Dated:17.06.2026.
Read the following:

1. From the CE, KDS, Vijayawada, Lr No: CE/KDS/VJA/OT4/AEE12/VLIS/ Dt:10-04-2026 (Compute No. 3214273).
2. From the CE, KDS, VJA, Lr.No. CE/KDS/VJA/OT4/AEE12/Drains-Guntur/ Dt:25.05.2026.

***

ORDER:-

In the references read above, the Chief Engineer, Krishna Delta System, Vijayawada, while explaining the details and circumstances, has requested the Government to accord (i) Necessary permission for laying the piped distribution network under the Varikapudisela Lift Irrigation Scheme in Veldurthy, Durgi, Macherla and Karempudi Mandals of Palnadu District and (ii) Administrative Approval for the work of "Land Acquisition for laying of piped distribution network under Varikapudisela Lift Irrigation scheme in Veldurthy, Durgi, Macherla and Karempudi Mandals of Palnadu District" for a total amount of Rs.88.00 Crores, under the Head of Account MH4700-00 on M &MI (01) MI (136) – KDS- GH(11) NSP-SH(27)-530 MW -531/532.

2) After careful examination of the matter, Government hereby accord (i) Permission for laying the piped distribution network under the Varikapudisela Lift Irrigation Scheme in Veldurthy, Durgi, Macherla and Karempudi Mandals of Palnadu District and (ii) Administrative sanction for an amount Rs.63.14 Crores (Rupees Sixty Three Crore and Fourteen Lakhs only) for the work of "Land Acquisition for laying of piped distribution network under Varikapudisela Lift Irrigation scheme in Veldurthy, Durgi, Macherla and Karempudi Mandals of Palnadu District" "in principle" only to the extent of the Land Acquisition (LA) component, under the Head of Account MH4700-00 on M &MI (01) MI (136) – KDS-GH(11) NSP-SH(27)-530 MW -531/532.

(PTO)

కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీతో మరో అడుగు పడిందని వెల్లడించారు. నిధులు మంజూరు చేయడమేకాకుండా.., యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. అంతేకాక గతంలో ఫారెస్ట్ క్లియరెన్స్ కు రూ.14.81 కోట్లు నిధులను అటవీశాఖకు జమ చేసిందన్నారు. ఎగువ పల్నాడు దశాబ్దాలుగా సాగు, తాగునీటి కోసం అల్లాడిపోతుంటే గత వైసీపీ ప్రభుత్వం తాత్సారం చేసిందని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 20 సంవత్సరాలుగా వరికపూడిశెలపై పచ్చి అబద్దాలు ఆడుతూ ప్రజలకు తీరని ద్రోహం చేశాడని చెప్పుకొచ్చారు.

వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాచర్ల మాజీ..

ఇంకా సిగ్గులేకుండా నీచ రాజకీయాలు చేయడం ఆయన చెల్లుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతు పక్షపాత ప్రభుత్వంగా ముద్ర వేసుకుందన్నారు. పల్నాడులో రైతు కష్టాన్ని చూపి చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు వరికపూడిశెల నిర్మించి తీరుతామని చెప్పారని గుర్తు చేశారు.

ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషి చేస్తూ.., నిధులు కేటాయిస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల సమస్యలను పక్కనపెట్టి కూటమి ప్రభుత్వం విజయాలు చెప్పుకోవడం విడ్డూరం కైపు వెంకట కృష్ణారెడ్డి

దొనకొండ జూన్ 17 జన సముద్రం :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కె కె సి రాష్ట్ర అధ్యక్షుడు, దర్శి అసెంబ్లీ ఇన్‌చార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి విమర్శించారు

దొనకొండ మండలంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు తాగునీరు సాగునీరు ఉపాధి గిట్టుబాటు ధరలు వంటి అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రభుత్వం మాత్రం ప్రచారాలకే పరిమితమైందన్నారు ఎన్నికల సమయంలో దొనకొండ మండల ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. దొనకొండకు పరిశ్రమలు తీసుకొస్తామని, విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పిన వాగ్దానాలు నేటికి ఎక్కడ అమలయ్యాయో కూటమి ప్రభుత్వం మరియు స్థానిక నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

దొనకొండ మండలంలో తాగునీటి సమస్య, సాగునీటి సమస్య ఇప్పటికీ పరిష్కారం కాక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెండేళ్ల పాలనలో ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో వెల్లడించాలని కోరారు.

దొనకొండ ప్రాంత రైతులు, ముఖ్యంగా పొగాకు, శనగ, మిరప రైతులు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు ఖర్చులు పెరిగిపోతుండగా పంటలకు సరైన



ధరలు లభించక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఎన్నికల ముందు విలేజ్ వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందిస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీల పరిస్థితిపై ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు.

ఇక ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సార్ కార్యక్రమం నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ఓటర్లు తమ ఓటు వివరాలను ఒకటికి పది సార్లు పరిశీలించుకొని, ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని కోరారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ మీడియా సమావేశంలో బి.జె.ఏ. జయరాజ్ రైల్వే విశ్రాంతి ఉద్యోగుల సమైక్య అధ్యక్షులు దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షులు, దొనకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గఫూర్, అంబడిపూడి కృష్ణ, గుంటు ఏసోబు మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.